నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
శనివారం | 14 అక్టోబర్ 2023 పేజీలు 8

# నోరు జారితే నాలుక కోస్తాం

- ఆర్యవైశ్య పెద్దలపై ఆ ఇద్దరి తీరు హేయం
- మహాసభ ఆస్తులను అమ్మి సొమ్ము చేసుకునే ప్రయత్నాలు
- మహాసభ నిధులను కాజేశారు
- నెల్లూరులో అమ్మవారి ఆలయ నిర్మాణ సొమ్ములు మింగేసారు
- గుబ్బ చంద్రశేఖర్, ద్వారకానాథ్‌పై మండిపడ్డ ఆర్యవైశ్య పెద్దలు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్యవైశ్య పెద్దలు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** ఆర్యవైశ్య పెద్దలపై అవాకులు, చవాకులు పేలితే గుబ్బ చంద్రశేఖర్, ద్వారకానాధ్ నాలుకలు కోసేస్తామని ఆర్యవైశ్య సంఘాల నేతలు హెచ్చరించారు. ఆర్యవైశ్యుల పెద్దలమని చెప్పుకుంటున్న ఈ ఇద్దరు నేతలు ఆర్యవైశ్య మిగతా 2లో

### నిర్ధేశించిన గడువులోగా
# పనులు పూర్తి చేయండి

- జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల ఔట్ పేషెంట్ టోకెన్లు పెరగాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియలో ఎల్పీ జనరేషన్ కు నిర్దేశించిన సమయం మాత్రమే తీసుకోవాలని, జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల ఔట్ పేషెంట్ టోకెన్లు ఎక్కువగా ఉండాలని, ప్రయారిటి బిల్డింగ్ ల నిర్మాణం వేగవంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం టెలికాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే పూర్తి అయినచోట ఉన్న సిబ్బందిని ఇంకా సర్వే జరగవలసిన ప్రదేశాలకు తీసుకువచ్చి రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి అయిన తర్వాత ఎల్పీ జనరేషన్ కు ఇచ్చిన సమయం కంటే ఎక్కువ సమయం తీసుకోరాదని ఆదేశించారు. ఫారం 8 జనరేషన్ ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయరాదని ఆదేశించారు. జగనన్న హౌసింగ్‌లో భాగంగా బిలో బేస్మెంట్ లెవెల్ నుండి బేస్మెంట్ లెవెల్‌కు రావలసిన ఇళ్ల మిగతా 2లో

### స్పందన సమస్యలను
# వెంటనే పరిష్కరించండి

- పునరావృతం కాకుండా చూడండి
- నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్


స్పందనలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్

**మహానంది, మేజర్‌న్యూస్ :** స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని పునరావృత్తం కాకుండా చూడాలని మండల అధికారులను నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. శుక్రవారం మహానంది తహశీల్దార్ కార్యాలయం వద్ద స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులతోపాటు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలు తమ ధరఖాస్తులను సమర్పించారు. మొత్తం 45 మంది అర్జీలు అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఇందులో మహానంది క్షేత్రం నుంచి వ్యవసాయ కళాశాల వరకు ఉన్న చిధ్రమైన రోడ్డును మరమ్మత్తులు చేయించాలని


స్పందనకు హాజరైన ప్రజలు, అధికారులు

అధికంగా ధరఖాస్తులు వచ్చాయన్నారు. ఒంటరి మహిళ పెన్షన్ క్రింద, సమస్యలపై మహానంది మండలం అబ్బీపురం గ్రామంలోని జగనన్న కాలనీలో ఒక్కొక్కరికి రెండు,మూడు ప్లాట్లు ఉన్నాయని, దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు. మహానంది చెంచులక్ష్మి గూడెంలో ప్రధానంగా త్రాగునీరు, విద్యుత్ సమస్యలు, అంతర్గత దారుల సమస్యలు ఉన్నాయని పరిష్కరించాలని గూడెం పెద్ద, గిరిజనులు ధరఖాస్తులను అందించారన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ధరఖాస్తులపై వెంటనే స్పందించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించామన్నారు. మండలంలో 33 కేసులు రీ ఓపెన్‌లో ఉన్నాయని, మళ్లీ మళ్లీ రిపిట్ కాకుండా పరిష్కారం చూపాలని, కాలపరిమితి లోపల చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలు ఉంటే జిల్లా స్థాయికి పంపాలని ఆదేశించారు. ఇక్కడ వస్తున్న సమస్యలన్ని మండల స్థాయిలో పరిష్కారమయ్యేనన్నారు. ప్రతి రోజు సచివాలయల్లో మిగతా 2లో

### క్రమంగా తగ్గుతున్న
# శ్రీశైలం డ్యాం నీటిమట్టం

- తెలంగాణ పవర్ హౌస్‌లో ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి
- 849.10 అడుగులకు చేరిన నీటిమట్టం



**శ్రీశైలం, మేజర్ న్యూస్:** శ్రీశైల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుండి ఎటువంటి వరద ప్రవాహం లేకపోవడంతోపాటు తెలంగాణ పవర్ హౌస్ లో ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తుండటంతో శ్రీశైలం డ్యాం నీటిమట్టం క్రమంగా తగ్గుముఖం పడుతుంది. డ్యాం బ్యాక్ వాటర్ ద్వారా దిగువ ప్రాంతాలకు మిగతా 2లో

తూతూమంత్రంగా సామాజిక తనిఖీ బృందం 2లో

వ్యక్తిగత దూషణలకు పాల్పడితే సహించం 8లో

### దసరా సెలవులకు
# ఊరెళ్తున్నారా జాగ్రత్త..!

**కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్**


కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్

**కర్నూల్ క్రైమ్, మేజర్ న్యూస్ :** దసరా సెలవులకి మీ ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్తున్నారా .!అయితే మీసమీప పోలీసుస్టేషన్‌లో సమా చారం ఇవ్వండి దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచుతాం.దసరా పండుగ సెలవుల నేపథ్యంలో సొంత ప్రాంతాలకు వెళ్ళే ఆయా కాలనీ, అపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా పోలీసు అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలోవిజ్ఞప్తి చేశారు.ఊళ్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇళ్ళకు తాళం వేసి సొంత గ్రామాలకు వెళ్లే వారు ఇళ్ళల్లో బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, డబ్బులు ఉంచవద్దనిజిల్లా పోలీసు అధికారులు తెలిపారు.విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో గానీ, లాకర్లు లేని వారు వాటిని తమ తెలిసిన వారి ఇళ్ళల్లో లేదా బంధువుల ఇళ్ళల్లో భద్రపరుచుకోవాలన్నారు. ఇళ్ళకు తాళం మిగతా 2లో

సూర్య

శనివారం | 14 అక్టోబర్ 2023

# నోరు జారితే నాలుక కోస్తాం

(మొదటిపేజీ తరువాయి)

మహాసభ నిబంధనల ప్రకారం పదవీ కాలం పూర్తయినా దాన్ని వీడకుండా సంస్థ ఆస్తులు అమ్ముకునేందుకు ప్రయత్నిస్తున్నారని, నిధులను కాజేస్తున్నారని వారు ఆరోపించారు. మహాసభ నిధుల్లో నుండి కాజేసిన 25లక్షల రూపాయలను నెల రోజుల్లోగా తిరిగి చెల్లించాలని, అలాగే నెల్లూరు అమ్మవారిశాల నిధుల వ్యయానికి సంబంధించిన లెక్కలు చూపించాలని వారు డిమాండ్ చేశారు. అలా చేయకపోతే వారిపై ఆర్య వైశ్యుల్లో ఇప్పటి వరకు అమలులో లేని కులబహిష్కరణ నిర్ణయం తీసుకోవలసి ఉంటుందని వారు తీవ్రంగా హెచ్చరించారు. శుక్రవారం కర్నూలు నగరంలోని అవోపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు, అవోపా అధ్యక్షుడు సురేష్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కర్నూలు జిల్లా అధ్యక్షుడు నాగేళ్ల రాజగోపాల్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి రత్నప్రసాద్, అవోపా రాష్ట్ర నాయకుడు నాగేశ్వరరావు, మహాసభ మాజీ కార్యదర్శి వాయుగండ్ల సుబ్బారావు, మీడియా సెల్ అధ్యక్షుడు ఎస్.కె.మహేష్,, శే షగిరిశెట్టి, జవహర్‌బాబు, అమర్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ మహిళా నాయకురాలు అనిత తదితరులు మాట్లాడారు. 2023-25 సంవత్సరానికి ఆర్యవైశ్య మహాసభకు రాష్ట్ర అధ్యక్షునిగా సిహెచ్ చిన్నసత్యనారాయణ ఎన్నిక జరిగి ప్రమాణ స్వీకారం పూర్తయినా ఆ స్థానాన్ని వీడకుండా మహాసభ నిబంధనలు తుంగలో తొక్కి సంస్థ ఆస్తులను దుర్వినియోగపరుస్తున్నారని ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు విరుచుకుపడ్డారు. 2019లో ఆర్యవైశ్య మహాసభకు జరిగిన ఎన్నికల్లో తమ ప్యానెల్‌కు చెందిన సుబ్బరాయుడు చేతిలో ఘోరాతి ఘోరంగా ఓడిపోయిన ఈ ఇద్దరు ఆ తర్వాత మహాసభ ను దౌర్జన్యంగా ఆక్రమించారని ఆయన ఆరోపించారు. తాను అధ్యక్షుడినైతే మహాసభకు 50లక్షల రూపాయలు ఇస్తానని చెప్పిన ద్వారకానాధ్ ఇప్పటి వరకు ఆ నిధులివ్వకపోగా సంస్థ నిధులనే కాజేశారని ఆయన విమర్శించారు. ఆర్యవైశ్య మహాసభ భవనాన్ని కూల్చేసి శిధిలాల ను కూడా సొమ్ము చేసుకున్న ఘనత ద్వారకానాధ్‌దని జయంతి చెప్పారు. దౌర్జన్యంగా మహాసభ పీఠం ఎక్కిన ద్వారకానాధ్ పేద ఆర్యవైశ్యులకు కరోనా సమయంలోనూ, ఆ తర్వాత కూడా ఎలాంటి చేయూతనివ్వలేదని ఆయన విమర్శించారు.

ద్వారకానాధ్‌తో అంటకాగి తిరుగుతున్న గుబ్బ చంద్రశేఖర్ చరిత్ర మరింత హీనమైందని జయంతి చెప్పారు. ఆర్యవైశ్య కుల పెద్దగా అందరికి అండగా నిలిచిన దివంగత కొణిజేటి రోశయ్యతో ఎప్పుడూ చీవాట్లు తింటూ మహాసభకు దూరం పెట్టబడిన చంద్రశేఖర్ ఇప్పుడు పెద్దాయన పేరు చెప్పుకుని బ్రోకరిజం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాశీ అన్నపూర్ణ సత్రం కమిటి సభ్యునిగా పని చేసిన సమయంలో సత్రాన్ని సిగరెట్, సారాయి క్లబ్‌గా మార్చిన చరిత్ర చంద్రశేఖర్‌దని ఆయన అన్నారు. పార్టీలకు అతీతంగా ఆర్యవైశ్యులకు అండగా నిలిచేందుకు ఏర్పాటై 120 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉన్న ఆర్యవైశ్య మహాసభను వీరిద్దరూ నిర్వీర్యం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య మహాసభను అధికారపార్టీని అడ్డం పెట్టుకుని వీధిపాల్జేసారని, అధికారపార్టీకి వారిద్దరూ చెడ్డపేరు తీసుకువస్తున్నారని ఆయన చెప్పారు. ఒక కార్పోరేషన్‌కు ఛైర్మన్‌గా చెప్పుకుంటూ పదవీకాలం పూర్తయినా దాన్నే పట్టుకుని వేలాడడం వీరికే చెల్లిందని ఆయన పేర్కొన్నారు. కార్పోరేషన్ ఛైర్మన్‌గా ఏమి చేశారో చెప్పుకునే ధైర్యం ఉందా అని ఆయన చంద్రశేఖర్‌కు సవాల్ విసిరారు. వీరిద్దరూ మహాసభ జోలికి రాకుండా ఉండాలని లేకపోతే కఠినంగా వ్యవహరిస్తామని వారు హెచ్చరించారు. కాజే సిన నిధులను తిరిగి చెల్లించాలని, కూల్చేసిన మహానభ కార్యాలయానికి భవనాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేసిన ఆయన కుల పెద్దలపై నోరు పారేసుకుంటే ఆర్యవైశ్యులు చూస్తూ కూర్చోరని తీవ్రంగా హెచ్చరించారు.

### క్రమంగా తగ్గుతున్న

# శ్రీశైలం డ్యాం నీటిమట్టం

(మొదటిపేజీ తరువాయి)

మొత్తంగా 25,460 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 2,312 క్యూసెక్కులు,మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 2,400 క్యూసెక్కులు,హంద్రీనీవా సుజల స్రవంతికి 1,560 క్యూసెక్కులు,మల్యాల కెసిసికి 337 క్యూసెక్కులు ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తికి 18,663 క్యూసెక్కుల నీటిని వినియోగించుకున్నారు. గురువారం ఉదయం నుండి శుక్రవారం ఉదయం 6 గంటల వరకు 9.124 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి విద్యుత్ ఉత్పత్తి అనంతరం వినియోగించుకున్న నీటిని నాగార్జునసాగర్కు విడుదల చేశారు.శుక్రవారం సాయంత్రం సమయానికి జలాశయం నీటిమట్టం 849.10 అడుగులుగా నీటి నిల్వ సామర్థ్యం 78.0365 టీఎంసీలుగా నమోదయింది.ఏడాది శ్రీశైలం డ్యాం పూర్తిస్థాయిలో నిండకపోవటంతో రైతాంగం తీవ్ర నిరాశ చెందారు. లక్షల ఎకరాలు పంట నష్టం వచ్చినట్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

### స్పందన సమస్యలను

# వెంటనే పరిష్కరించండి

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోవాలన్నారు. రెవెన్యూ సర్వీస్‌లకు సంబంధించి అనే సమస్యలు వస్తున్నాయన్నారు. అధికారుల సమన్వయంతో పని చేస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి బుడ్డా రెడ్డి యశస్విని, జడ్పీటీసీ మహేశ్వరరెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

**అధికారుల నిర్లక్ష్యం... స్పందనకు ప్రజాదరణ కరవు**

మహానంది గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి స్పందన, జగనన్నకు చెబుతాం కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన కరవైంది. సమాచారం లేకపోవడంతో మండలంలోని ప్రజలు ధరఖాస్తులు సమర్పించేందుకు ప్రజా సమస్యలను తెలిపేందుకు రాలేకపోయారు. జిల్లా కలెక్టర్ కార్యక్రమంలో పాల్గొంటే కేవలం పదుల సంఖ్యలో దరఖాస్తులు రావడం ఇందుకు నిదర్శమన్నారు. మండలంలో 13 గ్రామ పంచాయతీలు ఉంటే సమాచారం లేకపోవడంతో కేవలం రెండు, మూడు గ్రామాలు తప్ప స్పందన కార్యక్రమానికి రాలేకపోయారు. స్పందన కార్యక్రమంపై ఒకరోజు ముందు అది కూడా సాయంకాల సమయంలో దండోరా వేయించామని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని ప్రజలు అనుకుంటున్నారు. సమాచారం లేకపోవడంతో ఈ కార్యక్రమానికి రాలేకపోయామని ఆయా గ్రామాల ప్రజలు నుంచి విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి కార్యక్రమాల ఉంటే ముందుగా ప్రజలకు తెలియజేయాలని తమ సమస్యలు తెలుపుకునేందుకు అవకాశం ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

# దసరా సెలవులకు ఊరెళ్తున్నారా జాగ్రత్త..!

(మొదటిపేజీ తరువాయి)

వేసి ఇతర ప్రాంతాలకు వెళ్ళే వారు ముందస్తుగా సమీప పోలీసు స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు. దొంగతనాలు జరగకుండా గస్తీ పోలీసులు ఆయా ప్రాంతాలలో రాత్రి వేళ ప్రత్యేక నిఘ ఉంచుతారని జిల్లా పోలీసు అధికారులు తెలిపారు. దసరా సెలవులకు తమ స్వంత ఊర్లకు వెళ్లే వారు ఈ క్రింది సూచనలు, సలహాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే మంచి దన్నారు. ఇళ్ళల్లో నగదు, బంగారు, వెండి, ఇతర విలువైన ఆభరణాలు ఉంచుకోరాదు. కొందరు తమ బ్యాగుల్లో నగదు, బంగారు, ఇతర ఆభరణాలనుఉంచుకుని బస్సుల్లో , ఇతర వాహనాలలో ప్రయాణం చేసే సమ యంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉంది. కావున తగిన జాగ్రత్తలు పాటించా లి.ఎలక్ట్రిషియన్లు, ప్లంబర్లు, కార్పెం టర్లు, గ్యాస్ స్టవ్ రిపేర్ పేరిట అపార్ట్మెంట్ లకు వచ్చే అనుమానిత వ్యక్తులనుఅనుమతించ కూడదు.కాలనీలలో ఎవరైనా అనుమానాస్ప ద వ్యక్తులు తిరుగుతూ వుంటే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. లేదా డయల్ 100 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి.వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేసుకోవాలి. ద్విచక్ర వాహనాలకు తాళాలు వేయటంతో పాటు వీలైతే చక్రాలకు కూడా చైన్‌లు కూడిన తాళంవేయటంమంచిది.సాధ్యమైనంతవరకు పట్టణ వాసులు తమ ఇండ్లకు సి.సి. కెమెరాలను అమర్చుకొంటే మంచిది. సీసీ కెమెరాలు అన్‌లో ఉండే విధంగా చూసుకో వాలి. సెలవుల్లో ఊర్ల కు వెళుతున్న వారు ఇంటి బయట, ఇంటిలో కనీసం 1, 2 లైట్లు వేసి వుంటే మంచిది.ఇంటికి ఇరువైపులాన మ్మకమైన వారు ఉంటే మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండ మని చెప్పి వెళ్లటం మంచిది.ఆయా కాలనీ ల సంక్షేమ సంఘాలు ఈ పండుగ సెలవు లు ముగిసే వరకు రాత్రి సమయాల్లో గస్తీని ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు అరికట్టవచ్చు. మీ ఆభరణాలను మెరుగు పెడతాం అని , తక్కువ రేటుకు బంగారం, వెండి నగలను అమ్ముతాము అని ఇళ్ళ దగ్గరకు వచ్చే వారి పట్ల అప్రమత్తంగా వుండాలి.అపార్ట్మెంట్ కాంప్లెక్స్ వారు, మార్కెట్లు, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణముల లోనూ మరియు అన్ని వ్యాపార సముదా యాలలో 24/7 సెక్యూరిటీ గార్డ్/ వాచ్ మెన్‌లను విధిగా నియమించుకోవాలని , సిసి కెమెరాలను అమర్చుకుంటూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ దొంగతనాలను అరిక ట్టడానికి జిల్లా ప్రజలు పోలీసులకు సహక రించాలని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ అన్నారు అత్యవసర సమయాలలో డయల్ 100 లేదా 112కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

# నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయండి

(మొదటిపేజీ తరువాయి)

నిర్మాణం చాలా మందకొడిగా జరుగుతుందన్నారు. కర్నూలు, నందవరం, కోడుమూరు, సి. బెలగల్, గూడూరు అర్బన్, హాలహర్వి మండలాల్లో టార్గెట్ ఉన్నప్పటికీ జీరో ప్రోగ్రెస్ చూపించడంపై కలెక్టర్ సంబంధిత ఎంపిడిఓ లు, ఏ ఈ లపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల్లో పురోగతి చూపకపోతే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.. ఐహెచ్ఎల్ఎస్‌ల నిర్మాణంలో కూడా సంబంధిత అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల ఔట్ పేషెంట్ టోకెన్లు సంఖ్య ఇంకా పెరగవలసిన అవసరం ఉందని, ఆ మేరకు చర్యలు తీసుకోవాలని dmhoను ఆదేశించారు. ప్రయారిటీ బిల్డింగ్స్ కు సంబంధించి కూడా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ పంచాయితీ రాజ్ ఎస్ఈని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య రీ సర్వే ప్రక్రియపై డివిజన్ వారీగా ఆర్డీవోలు, సబ్ కలెక్టర్ తో సమీక్షించారు. గడువు లోపు రీ సర్వే ప్రక్రియ పనులు పూర్తి కావాలని జేసీ ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డిమౌర్య, సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఎస్ఈ పంచాయతీరాజ్, డ్వామా పిడి, హౌసింగ్ పీడీ డిఎంహెచ్వో, కర్నూలు- పత్తికొండ ఆర్డిఓలు, తహాశీల్దార్లు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

### జగనన్న నాయకత్వంలో

# వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జగనన్న నాయకత్వంలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు ప్రతి ఇంటా ఆరోగ్య రక్షణ కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టామని ఎమ్మెల్యే శ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చక్రాల సర్పంచు శ్రీ రాములు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. స్థానికంగా ఉన్న ప్రజలు హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సిబ్బందికి సూచించారు.

### తూతూమంత్రంగా

# సామాజిక తనిఖీ బృందం

**- అవినీతి జరిగింది కొండంత... తేల్చింది రవ్వంత**

**- అవేన్యూ ప్లాంటేషన్ మొక్కలు పెంచింది వేలల్లో ... బ్రతికింది వందల్లో**

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మిడ్తూరు మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏడాది కాలం పాటు జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి గ్రామీణ స్థాయిలో నిర్వహించిన సామాజిక తనిఖీ బృందం అవినీతిని వెలికి తీస్తే చర్యలు చెప్పాల్సిన అధికారులు మమ అంటూ వందల్లో రికవరీలు చూపుతూ తూతూ మంత్రంగా ప్రజా వేదికను నిర్వహించారు. ఒకవైపు గ్రామ నాయకుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. మిడ్తూరు మండలంలో శుక్రవారం జరిగిన సోషల్ ఆడిట్ నందు 16 ఆడిట్ నందు 2002 – 2023 ఆర్థిక సంవత్సవానికి కాంక్రీట్ ఆడిట్ చేశారు. టోటల్ రీకవరి జరిమానాతో కలిపి రూ.47403లు చూపించారు. ఉపాధి హామీ పథకం క్రింద అభివృద్ధి పనులు 22 మజరా గ్రామాలతో కలిపి 22 గ్రామ పంచాయతీల్లో పనులు చేపట్టారు. ఇందుకు సంబంధించి రూ. లక్షల్లో నిధులు విడుదల చేసి ఉపాధి సామాజిక మానిటరింగ్



సామాజిక తనిఖీ బృందం

అధికారి అన్వరాబేగం, ఎంపీడీవో జీఎన్ఎస్‌రెడ్డి ఆధ్వర్యం లో అకౌంట్ చదివి వినిపించారు. కొన్ని గ్రామాల్లో అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు వేలల్లో మొక్కలు నాటగా వందలు మాత్రమే బ్రతికాయి. ఒక తలముడిపి గ్రామం మినహా దాదాపు అన్ని గ్రామాల్లో మొక్కలు చనిపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సామాజిక తనిఖీ బృందం పలు పంచాయతీల్లో పండ్ల తోటలకు సంబంధించిన మొక్కలు కూడా కనిపించలేదని చర్చించుకోవడం కనిపించింది. అధికారులు తూతూ మంత్రంగా ఆడిట్ చేసి మమ అనిపించుకున్నారు. అవకతవకలకు పాల్పడిన క్షేత్ర సహాయకులకు నోటిసులు జారీ చేసి తమ ప్రభుత్వ ఉద్యోగులకు కూడా బిల్లులు మంజూరు చేయడం గమనార్హం. అంతేకాకుండా గ్రామంలో ఒక విఆర్ఎ భార్య పనికి రాకున్నా బిల్లులు చేయించి రాని వారి పేర్లు కూడా నమోదు చేయించి వారి వారి బంధువుల పేర్లు బిల్లులు డ్రా చేశారని తలముడిపి సర్పంచ్ వెంకటేశ్వర్లు సామాజిక తనిఖీ బృందం ముందు వాపోయాడు. దానిపై ఎపిడి అన్వరాబేగం ఎఫ్ఎపై చర్యలు తీసుకోవాలని, రీవకరికి ఆదేశించానని నివేదికలు బహిర్గతం చేయకుండానే మమ అనిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జిఎన్ఎస్‌రెడ్డి, ఎఇఓ సిబారాణి, ఎస్ఆర్‌బి కన్నారెడ్డి, ఎఇ ప్రతాప్‌రెడ్డి, ఎపిడి బాలాజీ నాయక్, ఎపిఓ జయంతి, టిఎలు, ఎఫ్ఎలు తదితర బృందం పాల్గొన్నారు.

## బాబు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా బయటికి రావాలని రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్ బాష ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆన్సర్ భాష మాట్లాడుతూ సైకో జగన్మోహన్ రెడ్డి చంద్రబాబునాయుడు ఎన్ని ఇబ్బందులుపెట్టినాచివరికి న్యాయమే గెలుస్తుందని అన్నారు. చంద్రబాబు నాయుడు కి అనారోగ్యం అన్న వార్తలతో ఆందోళన చెంది శుక్రవారం నాడు మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశామని వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బషీర్, నాగూర్, అక్బర్ బాషా, సమీఉద్దీన్, గఫార్, అజీం తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః**



మృతి చెందిన శ్రీనివాసుల రెడ్డి

కొలిమిగుండ్ల మండలం దళవాయిపల్లె గ్రామానికి చెందిన గజ్జెల శ్రీనివాసుల రెడ్డి 38 తండ్రి వెంకట రామిరెడ్డి అను రైతు అప్పుల బాధతో శనగలకు పెట్టే మాత్రలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతన్ని చికిత్స నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తీసుకెలుతుండగా మార్గమధ్యలో చనిపోయాడు. ఇతనికి విజయలక్ష్మి అనే ఆమెతో వివాహమై ఒక కొడుకు, ఒక కూతురు సంతానం కలరు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

## వైద్య సేవలను వినియోగించుకోండి

**ప్యాపిలి, మేజర్న్యూస్ః** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం ద్వారా వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఎంపిడిఓ ఫజుల్‌రహిమాన్ తెలిపారు. శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల పరిధిలోని వెంగళాంపల్లె గ్రామంలో ఎంపిడిఓ ఫజుల్‌రహిమాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పిటిసి దిలీప్‌చక్రవర్తి, గ్రామ సర్పంచ్ రంగస్వా మిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 525 ఓపిలు, 12 రెఫరల్ చేయడం జరిగిందని వైద్య బృందం పేర్కొన్నారు. డిప్యూటి తహశిల్దార్ మారుతీ, కమ్యునిటీ హెల్త్ అధికారి విజయకుమారి, హెల్త్ ఎడ్యుకేటర్ రాఘవేంద్రగౌడ్, మనోహర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి మంజుల,రేణుక, సచివాలయ సిబ్బంది, ఎంజిఎల్‌హెచ్‌పిలు, ల్యాబ్ టెక్నిషియన్లు, పార్మసిస్ట్‌లు, ఆరోగ్యసిబ్బంది,ఆశవర్కర్లు, వాలంటీర్లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



వృద్ధుడికి మందులను అందిస్తున్న అధికారులు, నాయకులు

## విద్యను నేర్చుకున్న పాఠశాలకు విరాళం



హెచ్‌ఎంకు విరాళం అందిజేస్తున్న వైకాపా నాయకులు

**డోన్, మేజర్న్యూస్ః** మండల పరిధిలోని దొరపల్లె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు విద్యను అభ్యసించిన పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా రూ.5వేలను గ్రామానికి చెందిన పూర్వపు విద్యార్థులు రాము, రఘులు విరాళం అందించారు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ఏపి మీట్ కార్పోరేషన్ చైర్మన్ ఎం.శ్రీరాములు, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, జడ్పిటిసి బద్దల రాజ్‌కుమార్, వైకాపా మండల యూత్ నాయకుడు దొరపల్లె చిరంజీవిల చేతుల మీదుగా పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వరరెడ్డికి పూర్వపు విద్యార్థులు రాము, రఘులు రూ.5వేల విరాళం అందించారు. ఈ సందర్భంగా ఏపిమీట్‌కార్పోరేషన్ చైర్మన్ ఎం.శ్రీరాములు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి, ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సౌకర్యార్థం ఈ విరాళాన్ని వినియోగించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కొరకు విరాళం అందజేసిన పూర్వపు విద్యార్థులు రాము, రఘులను ఆదర్శంగా తీసుకొని, మరికొంత మంది ముందుకు వచ్చి, పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## చంద్రబాబు అరెస్టు దారుణం

**– రాజకీయ కక్ష్యతోనే ఇరికించారు.. – సిబిఎన్ అక్షరాలతో వెలిగించిన దీపాలు**

**ఆస్పరి,మేజర్న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జీ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విడుదల కోరుతూ, ఆస్పరిలోని అంబేద్కర్ కాలనీలో టీడీపీ యూత్, తెలుగు మహిళలు చంద్ర బాబును విడుదల చేయాలని సిబిఎన్ అక్షరాలతో దీపాలు వెలిగించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు సతీష్ మాట్లాడుతూ, కక్ష సాధింపే లక్ష్యంగా అక్రమ కేసులతో ప్రశ్నించే గొంతులను అణచి వేస్తున్న దుర్మార్గపు సీఎం జగన్‌కు ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. చంద్రబాబు తన పాలనలో యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభిస్తే సైకో జగన్ అధికారంలోకి వచ్చి స్కిల్ డెవలప్‌మెంట్‌ను కిల్ చేసి విధ్వాంస పాలన సాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు రంగవేణి, వరాలమ్మ, లక్ష్మి, మహానందమ్మ, మహాలక్ష్మి, సంజమ్మ, సుష్మిత, తెలుగు యువతనాయకులు మారేష్, సంజయ్, సాగర్, షారూక్, రామాంజనేయులు, లోకేష్, మనోహార్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా క్రీడాకారులు. అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలి

**- జిల్లా విద్యాశాఖ కార్యాలయ. అడిషనల్ డైరెక్టర్ శ్యామ్యూల్ పాల్**



**కర్నూల్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్ :** జిల్లాక్రీడాకారులు. అంతర్జాతీయ స్థాయిలోఎదగాలని డీఈఓ కార్యాలయ అడిషనల్ డైరెక్టర్ శామ్యూల్ పాల్ ఆకాంక్షించారు. శుక్రవారం స్థానిక అవుట్డోర్ స్టేడియంలో జరిగిన ఎస్‌జిఎఫ్. ఆధ్వర్యంలోనిర్వహించిన. క్రికెట్,ఖో–ఖో,రైఫిల్ షూటింగ్, స్విమ్మింగ్ జిల్లా జట్ల ఎంపిక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగాఏర్పాటుచేసిన కార్యక్రమానికి గౌరవాధ్యక్షులుగా జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి లక్ష్మయ్య. జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం కర్నూలు,నంద్యాల శాఖకు సంబంధించి వెంకటేశ్వర్లు రవికుమార్ ప్రభాకర్లు పాల్గొన్నారు. శివకుమార్ ప్రభాకర్ శేఖర్‌పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ క్రీడా పోటీలకు వచ్చిన విద్యార్థులను చూస్తుంటే తన చిన్నతనం గుర్తొచ్చింది అన్నారు. తాను స్వతహాగా క్రికెట్ క్రీడాకారుడినని. క్రీడల్లో పాల్గొనడం ద్వారా చదువుతోపాటు క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక మానసిక వికాసంతోపాటు ఉన్నత విద్యా ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు మెరుగుపడతాయని సూచించారు. జిల్లా ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడా పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా పారదర్శకంగా నిర్వహించడంఅభినందనీయమని జిల్లా స్కూల్ గర్ల్స్ కార్యదర్శి లక్ష్మయ్యను వ్యాయామ విద్య ఉపాదేశ సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు వారి టీంలో ఆయన అభినందించారు తల్లిదండ్రులను తమ పిల్లలను చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహించినట్లయితే ఉజ్వల భవిష్యత్తు అందించిన వారవుతారని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి లక్ష్మయ్య మాట్లాడుతూ జిల్లాలో ఎస్జీఎఫ్ క్రీడా పోటీలను క్రీడా ఎంపికలను నిర్వహించేందుకు డీఈఓ ఏడిపాల్ కారం అభినందనీయమన్నారు కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు జిల్లా ఎస్జీఎఫ్ అసిస్టెంట్ సెక్రటరీలు శేఖర్, ఎంఎండి భాష సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

## సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.. కలెక్టర్



జగనన్న కు చెబుదాం స్పందన కార్యక్రమంలో వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించేల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన కిందిస్థాయి. అధికారులను ఆదేశించారు. శుక్రవారంమండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంపీడీవో కార్యాలయం నందు జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంకు కలెక్టర్ సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ హజరయ్యారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను, వినతులను వారు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను బ్యాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరష్కరించడంతో పాటు పరిష్కరించిన ఆర్జీలకు సంబందించి సం బందిత ఫిర్యాదు దారుని పిర్యాదు ముట్టినట్లు రశీదు కూడా తీసుకోవాలని కోరారు. స్పందన ఆర్జీలు పరిష్కరించడంలో రిఓపెన్, అసంతృప్తి కేసులు లేకుండా చుసుకోవాలని కలెక్టర్ కింది ఉద్యోగులకు సూచించారు. ఆర్జీదారుడు సంతృప్తి చెందేలా ఎండార్సెంట్ స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని అగ్రహారం గ్రామంలో స్మశానం లేక పోవడంతో ఆ గ్రామస్థులు స్మశాన స్థలంను కేటాయించాలని కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. అలాగే అలువాల గ్రామ రైతులు తమ పంటలు ఎండిపోతున్నాయి కావున పంటలకు సాగునీరు విడుదుల చేయాలని వినతి పత్రం అందజేశారు. అలాగే మండల కేంద్రమైన గోనెగండ్లలో బీసీ బాలుర హస్టల్‌ను ఏర్పాటు చేయాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు నాగరాజు, కాజా, కృష్ణా, రాఘునాట్లు అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఇలా పలు గ్రామాల నుంచి పలు సమస్యలను అధికారులు స్వీకరించారు. ఆ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, ఎంపీపీ నసూరుద్దీన్, జిల్లా స్థాయి అదికారులు పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో దసరా ఏర్పాట్లు నిల్

**మహానంది, మేజర్న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో రేపటి నుంచి జరిగే శరన్నవరాత్రి మహోత్సవాల ఏర్పాట్లు నిల్ అని భక్తులు, ప్రజలు అనుకుంటున్నారు. ప్రతి ఏడాది ప్రతిష్టాత్మకంగా దాతల సహకారంతో లక్షల రూపాయల ఖర్చుతో దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. వారం రోజుల ముందుగా ఏర్పాట్లను చేస్తుంటారు. ఆలయాన్ని అత్యంత సుందరంగా విద్యుత్ కాంతులతో అలంకరిస్తారు. అలాంటిది ఈ ఏడాది ఒక్కరోజులో దసరా ఉత్సవాలు ప్రారంభం అవుతున్నా ఇంత వరకు విద్యుత్ సుందరీకరణ టెండర్లు పూర్తి కాలేదని సమాచారం. లక్షల రూపాయల ఆదాయం వస్తున్నా ఏర్పాట్లలో అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. ప్రతినిత్యం వేల సంఖ్యలో భక్తులు క్షేత్రానికి వస్తుంటారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు అమ్మవారికి పల్లకి సేవను నిర్వహిస్తారు. ఈ విద్యుత్ కాంతుల మధ్య అమ్మవారి పల్లకి సేవ సుందరంగా కనిపించడం జరుగుతుంది. అలాంటిది ఇంత వరకు టెండర్లే పూర్తి కాలేదంటే అధికారులు ఇంకెప్పుడు టెండర్లు నిర్వహిస్తారో గుత్తెదారుడు ఎప్పుడు విద్యుత్ కాంతులను వెలిగిస్తారో అధికారులకే తెలియాలంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. ఆహ్వాన పత్రికలనే రెండు రోజుల ముందు పంపిణీ ప్రారంభించిన అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పనులను వేగవంతం చేసి దసరా ఏర్పాట్లను వేగవంతంగా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజల మెప్పు పొందడం సంతృప్తి నిచ్చింది- ఎమ్మెల్యే

**నంద్యాల అర్బన్, మేజర్న్యూస్ :**

31వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టిన సందర్భంగా వార్డు ప్రజలు స్థానికంగా ఉన్న సమస్యలను తెలియజేస్త ప్రధానంగా రోడ్లు, డ్రైన్లను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈనేపథ్యంలో వారికి రోడ్లు, డ్రైనేజీ వేయించాకే తాను వార్డులో అడుగుపెడ తానని నాడు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. శుక్రవారం 31వ వార్డులో రూ.23లక్షల 50వేలతో నిర్మించిన రోడ్లు, డ్రైనేజీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. వీరితో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ పాంషావలి, కౌన్సిలర్ అనురాధ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంతో వినూత్నమైన, ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం అన్నారు. ప్రజలతో ఉంటూ ప్రజల సమస్యలను వారి గడపవద్దకు వెళ్లి తెలుసుకుని వారి సంక్షేమాభివృద్ధిని చేపట్టడం జరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమం ద్వారా 31వ వార్డులో చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ లేక ఇబ్బంది పడుతున్నామని వాటిని చేపట్టాలని కోరినట్లు తెలిపారు. వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ అమీర్, మాజీ కౌన్సిలర్ పుల్లమ్మ, వెంగళ్‌రెడ్డి, రామసుబ్బయ్య, వెంకటసుబ్బయ్య, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




రోడ్లు, డ్రైనేజీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

సూర్య



# ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



**కొలిమిగుండ్ల, మేజర్ న్యూస్ :** గోసంరక్షణ ప్రతి మానవుడి కర్తవ్యంగా భావించాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. కొలిమిగుండ్ల మండలం, తిమ్మనాయుని పేట గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రోజులపాటు తెలుగు పండితులు వై.వి.ఎస్. నారాయణరెడ్డి చేసిన శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ప్రవచనాలు, నందిపాడు గ్రామ భజన మండలిచే నిర్వహించిన భజనలు, భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం నిర్వాహకులు విశ్వనాథం సుధాకర శ్రేష్టి, సర్పంచ్ దాసరి చంద్రకళ గోపాల్, ఎం.పి.టి.సి. ఎనకండ్ల కుమారి, ఆలయ అర్చకులు చింతకుంట కిషోర్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు పత్తిపాడు వెంకటేశ్వర్లు, కంబగిరి స్వామి, ఎ.కోటేశ్వరరావు, ఎస్.వి.రమణయ్య, కె.వి.సుబ్బయ్య, ఈర్ల బాలన్న, బి.రాజేశ్, గురుకుమార్, సి.బాలయ్య, ఆర్. నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు యం.వెంకటప్రసాద్,బి.అరుణకుమారి, ఎస్.మయిమూన్, కె.బాపూజీ, కె.వి.కొండయ్య, బి.మదార్ సాహెబ్, డి.గురునాగయ్య, సి.బాల సుబ్రమణ్యం,యం.బాలసుబ్బరాయుడు, బి.గిరి, కె.జాకీర్, గోపాల్, విజయకుమార్ తో శ్రీకృష్ణ భజన మండలి సభ్యులు చంద్రశేఖర్, వెంకట శివారెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వానపత్రిక విడుదల

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని శ్రీమత్కన్యాకా పరమేశ్వరీ శరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రిక (బుక్‌లెట్)ను ఆర్యవైశ్య సంఘం పట్టణ అద్యక్షులు గాధంశెట్టి వేణుగోపాల్, కార్యదర్శి శ్రీరామ సుబ్రమణ్యంలు విడుదల చేశారు. ఈ బుక్‌లెట్ విడుదల కార్యక్రమాన్ని పట్టణంలోని ఆర్యవైశ్య భవనం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరిగే మత్కకన్యాకాపరమేశ్వరీ శరన్నవరాత్రి ఉత్సవాలలో ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 15వ తేదీ శ్రీ వాసవీమాత దుర్గాదేవి అలంకారం, 16వ తేదీన శ్రీ బాలాత్రిపుర సుందరిగా, 17వ తేదీ గాయత్రీదేవిగా 18వ తేదీ అన్నపూర్ణ అలంకారం, 19న మహాలక్ష్మీ అలంకారం, 20న సరస్వతీ దేవి అలంకారం, 21న శ్రీ లలితా త్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు తెలిపారు. 22వ తేదీ దుర్గాష్టమి వేడుకలు , కూష్మాండబలి నిర్వహించనున్నట్లు తెలిపారు. 22వ తేదీ దుర్గాదేవి అలంకారంలో 23న మహిశాసుర మర్ధిని అలంకారంతో పాటు విజయదశమి వేడుకలు నిర్వహించనున్నారు. 24వ తేదీ వాసవీమాత రథోత్సవం, 25న వసంతోత్సవం , పాన్పు సేవ, తొట్ల పూజ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ శాస్వత గౌరవ అద్యక్షులు పి.ఎస్.ఎస్ నారాయణ, కార్యదర్శి గుండా రవికుమార్, ట్రెజరర్ సముద్రాల చక్రపాణి, నాయకులు నూకల విజయ్ కుమార్ , నల్లగట్ల వెంకటేశ్వర్లు, దమ్మాల వెంకటసుబ్బయ్య, కాసుల జంగంశెట్టి, తిక్కా నాగరాజు, శివశంకరయ్య, రామకృష్ణ, డాక్టర్ రవికుమార్, నల్లగట్ల శివయ్య, బలరామయ్య, తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారి ఆహ్వానపత్రికను విడుదల చేసిన దృశ్యం

# ప్రజాక్షేత్రం నుంచి చంద్రబాబును దూరం చేసేందుకు సిఎం జగన్ కుట్ర

### డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి



దీక్షను ఉద్దేశించి మాట్లాడుతున్న ధర్మారం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడిని ప్రజాక్షేత్రం నుండి దూరం చేసేందుకు ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్ రెడ్డి కుట్ర చేస్తున్నారని, తక్షణమే జైళ్లులో ఉన్న చంద్రబాబుకి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి, అధునాతన వైద్యం అందించాలని డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. చంద్రబాబునాయుడి అరెస్ట్‌కు నిరసనగా చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారం నాటికి 31వ రోజుకు చేరుకున్నాయి. నిరసన దీక్షలో మండల పరిధిలోని గుమ్మకొండ గ్రామ టిడిపి నాయకులు కూర్చున్నారు. అనంతరం దీక్షలో కూర్చున్న వారికి మండల టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులుయాదవ్ ఆధ్యక్షతన ధర్మారం మన్నె సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణులు ఉదయం సంఘీబావం తెలిపి అనంతరం సాయంత్రం 5ః00 గంటలకు దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం అందించి దీక్షను విరమింపచేశారు. ఈ సందర్భంగా ధర్మారం మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజానాయకుడు చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించి జైళ్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందులపాలు చేయడం దుర్మార్గమైన చర్యఅన్నారు. క్రమశిక్షణతో కూడిన ఆహార అలవాట్లు కలిగిన చంద్రబాబుని ఆరోగ్యపరంగా దెబ్బకొట్టి కుట్రలు చేస్తున్నారని, దీర్ఘకాలంగా చర్మ సంబందిత సమస్య వలన వేడి నీళ్లు అందించమని కోరగా వైకాపా ప్రభుత్వం పట్టించుకుందా అన్నారు. 40 ఏళ్ళకు పైగా రాజకీయ జీవితం, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిని అన్యాయంగా అరెస్ట్ చేయడమే కాకుండా కనీస సౌకర్యాలు లేకపోవడం దారుణమన్నారు. ప్రతిరోజు నిపుణులైన వైద్యులచే పర్యవేక్షణ ఉండేలా చూసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీక్షలో కూర్చున్న వారిలో గుమ్మకొండ గ్రామ టిడిపి నాయకులు హరిశంకర్, సుగాలి నాయుడు, రవికుమార్, నాగేశ్వరరావు, రామాంజినేయులు, పుండారికుడు, హనుమప్పనాయుడు, రంగడు, సుంకన్న, కుమార్, చిన్నరాముడు, నాగరాజు, వెంకటరాముడు, మద్దిలు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మురళీకృష్ణగౌడ్, వెంకటనారాయణ గౌడ్, ప్యాపిలి మండల టిడిపి అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య, అబ్బిరెడ్డిపల్లె గోవిందు, నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మారం మన్నె గౌతమ్‌రెడ్డి, గోవిందు, మహమ్మద్‌రఫీ, ఎల్ఐసి శ్రీరాములు, కమలాపురం రమేష్, న్యాయవాది భాస్కర్, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విశ్వశాంతి విద్యార్థులు



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఈనెల 12న కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి అట్లాటిక్స్ పోటీలకు ఆళ్లగడ్డ విశ్వశాంతి పాఠశాల నుండి అండర్ – 17 బాలుర విభాగంలో చరణ్ తేజ అథ్లెటిక్స్ విభాగంలో 400 మీటర్ల పరుగు పందెం, 400 రిలే పోటీలకు ఎంపిక కావడం జరిగిందని విశ్వశాంతి హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీనాథ్ రెడ్డితెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెనాలిలో జరగబోయే అంతర్రాష్ట్ర స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటాడని తెలిపారు. శిక్షణ ఇచ్చినటువంటిఆర్ఆర్ అకాడమీ కోచ్ డిపి సుబ్బరాయుడు,వ్యాయామ ఉపాధ్యాయుడు విక్రమ్‌ను విశ్వశాంతి స్కూల్ కరస్పాండెంట్శ్రీనాథ్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

## రెండవ సారి నంద్యాల డీసీసీ అధ్యక్షులుగా లక్ష్మీ నరసింహ యాదవ్



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** నంద్యాల పార్లమెంటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా రెండవ సారి శజే లక్ష్మీ నరసింహయాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహయాదవ్‌మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ వారినిగుర్తించి పదవులు ఇవ్వడం చాలా సంతోషం అన్నారు. త్వరలోనే నంద్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గంత్వరలోనే నియమిస్తామని పేర్కొన్నారు. 2024లో ఆంధ్రప్రదేశ్‌లో మరియు కేంద్రంలో అధికారంలోకి వచ్చే దిశగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు .తనను నంద్యాల డి సి సి అధ్యక్షుడుగా నియమించినందుకు లక్ష్మి నరసింహ యాదవ్ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకి, మాజీ ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీకి, సోనియా గాంధీకి, జాతీయ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌కి, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకి సిడబ్ల్యుసిమెంబర్ రఘువీరారెడ్డికి, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలికి, నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మరియు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. రెండవ సారి నంద్యాల డి సి సి అధ్యక్షునిగా ఎన్నికైన లక్ష్మి నరసింహ యాదవ్ కు నంద్యాల జిల్లా లోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు శుభా కాంక్షలు తెలిపారు.

## బీజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి



కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్ః** నంద్యాల జిల్లా, డోన్ నియోజకవర్గానికి చెందిన కొత్తకాపు హేమసుంధర్‌రెడ్డి బీజేపి పార్టీ అభివృద్దికి ఎంతగానో కృషి చేస్తున్నారు. ఆయన చేసిన కృషిని గుర్తించి, బీజేపి అధిష్టానం శుక్రవారం బీజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొత్తకాపు హేమసుందర్‌రెడ్డిని ఎంపికచేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనను గుర్తించి, తన సేవలకు గాను నేడు బీజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం తన అదృష్టమన్నారు. అనంతరం తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి గారికి, నంద్యాల జిల్లా అధ్యక్షురాలు బైరెడ్డి శబరి గారికి, కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకుంటూ, రెట్టింపు ఉత్సాహంతో బీజేపి పార్టీ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తానన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పతకాలు సాధించాలి

### - న్యాయవాది శ్రీధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రుద్రా రెడ్డి



**కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్ :** ఈనెల 14 నుంచి 16 వరకు వైయస్సార్ కడపజిల్లాలో రాష్ట్రస్థాయి జూనియర్‌బాలుర హ్యాండ్ బాల్ పోటీల్లో జిల్లా క్రీడాకారులుపాల్గొని విజేతలుగా తిరిగి రావాలని న్యాయవాది శ్రీధర్ రెడ్డి,జిల్లా హ్యాండ్ బాల్ సంగం కార్యదర్శిరుద్రారెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియం నందు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేశారు. అనంతరం న్యా యవాది శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా హ్యాండ్ బాల్ క్రీడాకారులు విజేతలుగా తిరిగి వస్తే ప్రత్యేక నజరానా అందించి ప్రోత్సహిస్తానన్నారు.

**జట్టువివరాలు :** జగదీష్,రియాజ్,అభి,మహేష్,భువనేష్,జనార్ధన్,సాగర్,సంపత్,ప్రసాద్, రాజు,షేక్షావలి,వహీద్, కార్తీక్,విశ్వనాథ్,రహమతుల్లా,కోచ్ గా కీర్తి వెంకటేష్, మేనేజర్‌గా దుర్గాప్రసాద్ వ్యవహరించనున్నారని జిల్లా కార్యదర్శి తెలిపారు.

# నవరాత్రులకు వేళాయే

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** దసరా నవరాత్రులకు వేళాయింది. హిందువులు జరుకునే ముఖ్యమైన పండు గల్లో దసరా ఒకటి. ఆశ్వయుజ మాసంలో ఈ పండును జరుపుకుంటారు. చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి అని పిలుస్తా రు. ఈ పండుగను పదిరోజుల పాటు నిర్వహిస్తారు. నవరాత్రులు, దుర్గా పూజ ఉంటుంది. అదే విధంగా పాండవులు వనవాసం వెళ్లి వచ్చి జమ్మి చెట్టుపై ఉన్న తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజుగా చెబుతారు. నవరాత్రులను మండల పరిధిలోని లద్దిపల్లె గ్రామంలో యువత, ప్రజలు తమకు తోచినంత చందా రూపంలో పొగు చేసుకొని అమ్మవారి విగ్రహాన్ని కూర్చొపెట్టి నవరాత్రులు ఘనంగా జరుపుతారు. గ్రామంలోని ప్రజలు వారి ఆడపడచులను ఇళ్ళకు పిలుచుకొని దసరా సంబరాలు జరుపుకుంటారు. అమ్మవారిని 9 రూపాల్లో అలంకరించుకొని ప్రత్యేక పూజలు చేస్తారు. గ్రామ ప్రజల వినోదం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలతో ప్రజలకు ఆనందం పంచుతారు. యువతకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అమ్మవారి విగ్రహాన్ని ఈ సంవత్సరం బొమ్మన మధుమోహన్‌రెడ్డి విగ్రహానికి రూ. 50 వేలు విరాళం అందజేశారని, అలాగే గ్రామ పూజారి రాజశేఖర్ శర్మ రూ. 30 వేల విరాళం ఇచ్చారని ఉత్సవ నిర్వాహకులు తెలిపపారు. ఈ సంబరాలను తిలకించడానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటారు. చివరి రోజున అమ్మవారి విగ్రహాన్ని పురవీధుల గుండా ఊరేగిస్తూ ఆమె ఆశీస్సులు గ్రామానికి నిండుగా ఉండాలని గ్రామంలోని ప్రజలందరూ పూజలు చేస్తారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తారు.



## మౌలిక వసతుల ఏర్పాటులో లోపాలున్నాయంటూ వెల్లడి

**టిడ్కో ఇళ్లను పరిశీలించిన భూమా కిషోర్ రెడ్డి**



టిడ్కో ఇండ్లను పరిశీలిస్తున్న కిషోర్ రెడ్డి బృందం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణ శివారులోఉన్నటిడ్కోగృహాలను బిజెపి బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి శుక్ర వారం పరిశీలించారు. ఈనెల 18న గృహ సముదాయాన్ని ప్రారంభించేం దుకు మంత్రులు,ఎంపీ,ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితర అధికారులు రావడం జరుగుతోంది. అక్కడ మౌలిక వసతులు ఎలా ఉన్నాయో పరిశీలించేందుకు భూమా కిషోర్‌రెడ్డి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా టిడ్కో గృహాల వద్ద మౌలిక వసతుల లోపాలు గుర్తించడం జరిగిందని కిషోర్ రెడ్డి విలేకరులకు తెలిపారు. ముఖ్యంగా 1400 టిడ్కో ఇళ్లకుఏర్పాటుచేసిన నీటి ట్యాంకులతో నీటి సమస్య తలెత్తుతుందన్నారు. ముఖ్యంగా నీటి వినియోగం ప్రతి ఒక్కరికి అవసరం అవుతుందని కానీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్యాంకుల ద్వారా పూర్తిస్థాయిలో నీటి సరఫరా ఇబ్బందిగా ఉంటుందన్నారు. రానున్న కాలంలో ఇది పెద్ద ఇబ్బందిగా మారుతుందన్నారు. అలాగే రహదారులు ఏర్పాటు కాలేదని ఆయన తెలిపారు. మౌలిక వసతులు పూర్తికాకమునిపే టిడ్కో ఇండ్ల ప్రారంభోత్సవానికి ఉత్సాహం చెబుతున్నారని ఆయన విమర్శించారు. ఆయన వెంట బిజెపి నాయకులు అంబటి మహేశ్వర్ రెడ్డి, నాగిరెడ్డి పల్లె శివశంకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎల్ కె ఆర్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు దసరా వేడుకలు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని పద్మావతినగర్ లో ఉన్న ఎల్‌కె ఆర్ ఇంటర్నేషనల్ పాఠశాలలో శుక్రవారం ముందస్తుదసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో చిన్నారి బాల బాలికల దసరా వేష దారణలు ఎంత గానో ఆకట్టుకున్నాయి. అనంతరం రావణాసురుని చిత్రపటాన్ని దహనం చేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలుగువారి పండుగలలో దసరా పండుగ చాలా విశేషమైందన్నారు. విజయానికి చిహ్నంగా జరుపుకునే ఈ దసరా పండుగ అందరికీ విజయాన్ని చేకూర్చాలని ఆకాంక్షించారు. అలాగే శరన్నవరాత్రుల విశిష్టతను తెలియజేస్తూ తమ విద్యార్థులు ఆయురారోగ్యాలతో ఉంటూ పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించాలని అమ్మవారికి విన్నవించినట్లు తెలియజేశారు అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంత గానో అలరించాయి. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పాఠశాల కోఆర్డినేటర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## చంద్రబాబు క్షేమం కోరుతూ పూజలు..!

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జైలు నుంచి త్వరగా బయటకు రావాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటూ మాజీ ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు శుక్రవారం స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంప్రత్యేక పూజలు చేసి 101 టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ రాజమండ్రి జైలులో చర్మ సంబంధిత సమస్యతో బాధపడు తున్న చంద్రబాబు నాయుడుని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చేర్పించి ఆయన కోలుకునే వరకు నిపుణుల బృందంతో నిత్యం పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు పై అక్రమ కేసు పెట్టి నిర్బంధించినా.. న్యాయం గెలుస్తుంది అన్నారు. త్వరలో జైలు నుండి విడుదలై ప్రజా క్షేత్రంలోకి వస్తారని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వాన్ని గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగాఉన్నారన్నారు. కార్యక్రమంలో రామదాస్ గౌడ్, దయాసాగర్, కొండయ్య చౌదరి, తురేగల్ నజీర్ అహ్మద్, మిఠాయి నరసింహులు, ఆంజనేయులు, కలీముల్లా, కటా రి రాజేంద్ర, మధుబాబు, రామకృష్ణ నాయుడు, నగేష్ ఆచారి, రంగస్వామి గౌడ్, శిల్పి భాస్కర్, దేవేంద్ర, మహేష్, శంకర్ గౌడ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



దేవాలయంలో టెంకాయలు కొడుతున్న టీడీపీ నాయకులు

## రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమరి మండల పరిషత్ బాలురన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ ఎం కోటయ్య శుక్రవారం తెలిపారు. ఈనెల 29వ తేదీన నంద్యాల ఎస్ పి జి ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అండర్ 17 బాలుర విభాగంలో లక్ష్మీ నరసింహ, వసంత, ఈశ్వర్, వైష్ణవి అలాగే అండర్ 14 విభాగంలో పండు, జెర్సీ లో ఎంపిక అయ్యారు అన్నారు. త్వరలో గుంటూరు,నంద్యాల జిల్లాల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో పిడి దాదా పీర్, ఉపాధ్యాయులు శాస్త్రి, శ్రీనివాసులు, రవీంద్రారెడ్డి, మహబూబ్ బాషా, వెంకట రాముడు, శంకర్, సురేష్ అప్ప, మోహన్ రాజు, ప్రవీణ కుమారి, పి ఈ టి భారతి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గంగుల నానికి శుద్ధజలం చూపిస్తున్న అధికారులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డపట్టణంలో ఈనెల18న టిడ్కో గృహాలను ప్రారంభించేందుకు అధికారులు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా అక్కడ చేరే లబ్ధిదారులకు నీటికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేవనిశుద్ధజలాన్ని అందిస్తున్నామని అధికారులు చెప్పడం జరిగింది. ఇందులో భాగంగా వారు శుక్రవారం ఎమ్మెల్యే గంగులనానిని కలిసి టిడ్కోఇండ్లకుసరఫరా చేసే నీటిని చూపించడం జరిగింది. చింతకుంట్ల చెరువు నుండి నీటిని శుద్ధిచేసి అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. శుద్ధి చేయకముందు ఉన్న నీటిని, శుద్ధి చేశాక వచ్చిన నీటిని శుద్ధి చేశాక వచ్చిన నీటిని బాటిల్లో నింపి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడ్కో ఎస్ ఈ రాజశేఖర్, కమిషనర్ రమేష్ బాబు, మున్సిపల్ ఏఈ సురేంద్రారెడ్డిలు పాల్గొన్నారు. టిడ్కో ఇండ్ల ప్రారంభోత్సవానికి రానున్న ప్రముఖులు : ఈనెల 18న ఆళ్లగడ్డ పట్టణ శివార్లలో నూతనంగా ఏర్పాటు చేసిన టిట్కో గృహ సముదాయాలను ప్రారంభించేందుకు పలువురు ప్రముఖులు రానున్నారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, పురపాలక శాఖ మాత్యులు ఆదిమూలపు సురేష్, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర నీటి పరిధిలో శాఖ సలహా మండలి సభ్యులు గంగుల ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదిత అధికారులు రానున్నారు.



ఎమ్మెల్యేకు శుద్ధ జలం చూపిస్తున్న మున్సిపల్ కమిషనర్

## వైకాపా మరోసారి అధికారంలోకి వస్తే ఇళ్లన్నీ జైళ్లు అవుతాయి – బీసీ ఇందిరమ్మ




పాదయాత్రగా బయలుదేరిన బీసీ ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** రాష్ట్రంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే ఇళ్లన్నీ జైళ్లు అవుతాయని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ అన్నారు. శుక్రవారంనాడు బాబుతోనేను సైతం అనే నినాదంతో బనగానపల్లె పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం వరకు ఆమె పాదయాత్రను నిర్వహించారు. ఈ పాదయాత్రకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. యాగంటిపల్లి మీరాపురం, పాతపాడు గ్రామాల వద్ద ఆయా గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు బీసీ ఇందిరమ్మకు స్వాగతం పలికి ఆమెతోపాటు పాదయాత్రగా బయలుదేరారు. సైకో పోవాలి సైకిల్‌రావాలి అంటూనినాదాలుచేశారు. అనంతరం యాగంటి శ్రీ ఉమామహేశ్వరులకు ప్రత్యేక పూజలను నిర్వహించి చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని త్వరగా జైలు నుంచి రావాలని అక్రమ కేసుల నుండి విముక్తి పొందాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా పాలనలో రాష్ట్రం అధోగతి పాలవుతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడిని కక్షపూరితంగా అక్రమ కేసులో ఇరికించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా బాబు 14 సంవత్సరాలపాటు పనిచేసి రాష్ట్ర అభివృద్ధి యువత భవిష్యత్ కోసమే పాటుపడాడని అలాంటి వ్యక్తిని అవినీతి చేశాడంటూ జైల్లో ఉంచడం ఎంత వరకు సమంజసమన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థ అంటూ ప్రతి 50ఇళ్లకు ఒక వాలంటీర్‌ను నియమించుకున్నారని మరో సారి వారికి అవకాశమిస్తే ప్రతి 50ఇళ్లకు ఒక పోలీసునుపెట్టి ఇళ్లన్నీ జైళ్లు చేస్తారని అలాంటి వ్యక్తికి మరోసారి అవకాశం ఇవ్వోద్దని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, టంగుటూరు శీనయ్య, కాపులపల్లె సర్పంచ్ తులసి రెడ్డి, యర్రగూడి సర్పంచ్ వరలక్ష్మి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వర రెడ్డి, యాగంటిపల్లె మౌళీశ్వర రెడ్డితోపాటు అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వద్దు..ఆరోగ్యమే మహా భాగ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ప్రజలు ఆరోగ్యం పట్ల ఆశ్రద్ధ చేయవద్దని ఎంపీటీసీ ఎద్దుల రాజేశ్వరి సర్పంచ్ మాధవిలు సూచించారు. మండలంలోని చింతలచెరువుజిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. తహసీల్దారు సుభద్రమ్మ, ఎంపీడీవో మహబూబ్ దౌలా, ఈఓఆర్‌డి సుదర్శన్ రావుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలకు అనస్థీషియా వైద్యురాలు రాజ్యలక్ష్మి, ఈఎన్‌టి చంద్రశేఖర్ రెడ్డి, కంటి వైద్య సహాయకురాలు సౌజన్య,స్థానిక వైద్యాధికారులు అంజలి,శివమోహన్‌లు పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రషీధాబేగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహార స్టాల్ విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం గర్భిణీ స్త్రీకి శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జేసిఎస్ జిల్లా అధ్యక్షుడు బాబులాల్ ,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,వైసిపి నాయకులు గణపతిరెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,లక్ష్మిరెడ్డి,సుదర్శన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,సుబ్రమాణ్యం,హనుమంతరెడ్డి, వేణుగోపాల్, సిహెచ్‌ఓ రమణమ్మ,హెల్త్‌ఎడ్యుకేటర్ వెంకటమ్మ,ఎంఈఓ న్యాంతుల్లా, పంచాయితీ కార్యదర్శి స్వప్న,ఎంపిహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్‌లు లింగారెడ్డి, వైద్య,ఆరోగ్య,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న అధికారులు,ప్రజా ప్రతినిధులు

### శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారు

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** నందవరంలో వెలిసిన సాక్షిమాత శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయం నందు దసరా శరన్నవరాత్రి వేడుకలు ఈ నెల 15వ తేదీ ఆదివారం నుండి 24వ తేదీ మగళవారం వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి రామానుజన్ తెలిపారు. అమ్మవారు ఈ నెల 15వ తేదీన శైలపుత్రి అలంకారంలో దర్శనమివ్వగా 16వ తేదీ సోమవారంనాడు బ్రహ్మచారిని అలంకారంలో 17వ తేదీ మంగళవారంనాడు చంద్రఘంటా అలంకారంలో 18వ తేదీ బుధవారం కూష్మాండ అలంకారం 19న గురువారం స్కందమాత అలంకారం, 20న శుక్రవారంనాడు కాత్యాయని అలంకారం, 21 శనివారంనాడు కాలరాత్రి అలంకారం, 22 ఆదివారం మహాగౌరి అలంకారం, 23 సోమవారం సిద్ధిధాత్రి అలంకారం, 24 మంగళవారంనాడు విజయదశమిరోజున శ్రీ చౌడేశ్వరీ దేవి అలంకారం నందు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఇదేరోజు సాయంకాలం షమివృక్ష పూజలు, సింహవాహన సేవ నిర్వహించనున్నట్లు ఆలయ ఈ.వొ తెలిపారు.

### ముగిసిన ఎల్లార్తి శేక్షావలి, షాషావలితాతల ఉరసు ఉత్సవాలు

**★ ఆకట్టుకున్న జియారత్ కార్యక్రమం**

**హొళగుంద,మేజర్‌న్యూస్ ః** హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో వెలసిన హజరత్ శేక్షావలి,హజరత్ షాషావలి తాతల ఉరసు ఉత్సవాలు శుక్రవారం వైభవంగా ముగిసాయి. మూడు రోజుల పాటు ఉరసు ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. శుక్రవారం జియారత్ కార్యాక్రమం పిఠాధిపతి తనయుడు నూర్‌బాబా పాల్గొన్నారు. పక్కీర్‌సాబ్‌లు డప్పులును మోగిస్తూ కోలాహాలం చేశారు. ఉరసు ఉత్సవాలకు ఆంధ్రా నలమూలల నుండి కాకుండా కర్ణాటక,మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల్లో ఎలాంటిం ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బంధోబస్తును నిర్వహించారు.



## ప్రత్యేక హోదా ఉద్యమంలో విద్యార్థులు ముందుండాలి


సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా ఆత్మగౌరవ వేదిక నాయకులు

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రత్యేక హోదా ఉద్యమంలో విద్యార్థులు ముందుండాలని ప్రజా ఆత్మగౌరవ వేదిక రాష్ట్ర అధ్యక్షులు భీమారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కృష్ణ, జిల్లా కార్యదర్శి నరసప్పలు పేర్కొన్నారు. శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ప్రత్యేక హోదా అనేది ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక సంజీవిని,విద్యా, ఉపాధి, వైద్యం అన్నీ అందుబాటులో వస్తాయన్నారు. నిధుల నియామకాలు సమపాలంలో జరుగుతాయని, నీటివాటా కూడ సక్రమంగా జరుగుతుందన్నారు. కంపెనీలు, ఫ్యాక్టరీలు వస్తాయని, స్వయం ప్రతిపత్తి ద్వారా ఇవన్నీ కూడ సాధ్యమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఉదయ్ కుమార్, కార్యదర్శి శేఖర్, సహాయ కార్యదర్శి పరమేష్, ఉపాధ్యక్షులు ప్రదీప్, రాజేష్ పవన్, తదితరులు పాల్గొన్నారు.

### అన్నప్రసాద సేవకు బ్రహ్మకుమారీ సంస్థచే

## 'పెసల'కు పురస్కారం అందజేత

### - పురస్కారం ప్రతి ఒక్క దాతకు అంకితం


బ్రహ్మకుమారి సంస్థ అవార్డు అందుకున్న పెసల శ్రీకాంత్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రతిరోజూ ఆసుపత్రికి వేల మంది పేద రోగులు వస్తుంటారు...వారికి సహాయకులుగా వచ్చే వారి ఆకలి తీర్చేదెవరు అని చెప్పుకుంటే నంద్యాల లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యుడు పెసల శ్రీకాంత్ పేరు చెబుతారు. అన్నమో రామచంద్ర అన్నవారికి కడుపులు నింపుతూ ఎందరో పేదల కడుపులు నింపిన శ్రీకాంత్ సేవలను గుర్తించి పట్టణంలోని ఎన్‌జీవో కాలనీలో ఉన్న బ్రహ్మకుమారీ సంస్థ పురస్కారం అందజేసింది. ఈసందర్భంగా పెసల మాట్లాడుతూ ఈ సేవ పురస్కారం ప్రతి ఒక్క దాతకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. మనందరి మీద మరింత బాధ్యత పెరిగిందని, లక్ష్య సాధనకు భవిష్యత్తులో మరింత ఉత్సాహం నింపిందన్నారు. లక్ష్యసాధన, ప్రోత్సాహం దిశగా బాధ్యతు పెంచడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈసందర్భంగా పలువురు పెసల శ్రీకాంత్‌ను అభినందించారు.

### ఉపాధ్యాయ బదిలీల్లో మోసాలకు పాల్పడిన వారి

## ఇంక్రిమెంట్లు నిలిపివేత



మాట్లాడుతున్న బీటీఎఫ్ సతీష్‌కుమార్

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాలో జరిగిన 2017 ఉపాధ్యాయ సాధారణ బదిలీల్లో కొందరు ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులు కలిసి భార్యాభర్తల కేటగిరి, ప్రాధాన్యత కేటగిరిలలో తప్పుడు ధృవీకరణ పత్రాలు సమర్పించి మోసాలకు పాల్పడిన అంశంలో సకల ఆధారాలతో రాష్ట్ర ప్రాంతీయ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని బీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సతీష్‌కుమార్ తెలిపారు. ఈ ఫిర్యాదులో భార్యాభర్తలు ఆనంద్, వనజాక్షిలను మరికొందరిని తప్పించి ఆర్‌జేడీ కడప వెంకటకృష్ణారెడ్డి 2020లో రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు తప్పుడు విచారణ నివేదిక సమర్పించారని తెలిపారు. కర్నూలు విద్యాశాఖ అధికారులు జీఓ ఉల్లంఘనకు పాల్పడుతూ బదిలీల్లో మోసాలకు పాల్పడిన ఉపాధ్యాయులపై తూతూ మంత్రంగా ఇంక్రిమెంట్ నిలిపివేత చర్యలు మాత్రమే తీసుకుని దోషులకు సహ కరిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల బదిలీల్లో భార్యభర్త కేటగిరిలో మోసాలకు పాల్పడిన వారిపై ఆరేళ్ళ తరువాత ఇంక్రిమెంట్ నిలిపివేత ఇచ్చారని పేర్కొన్నారు. బదిలీల్లో మోసాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జయపాల్, ఓబయ్య, సంజీవ్, శంకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

### యువతలో దేశభక్తి, ధర్మనిష్ట పెంచడానికి

## శౌర్య జాగరణ యాత్ర


శౌర్య జాగరణ యాత్రను స్వాగతం పలుకుతున్న సందీప్, తదితరులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 14వరకు జరిగే శౌర్య జాగరణ యాత్రను నంద్యాల జిల్లాలో అహోబిలం పుణ్యక్షేత్రం నుంచి ప్రారంభించి 14 రోజులుగా నంద్యాల జిల్లా అంతా పర్యటించి శుక్రవారం నంద్యాలకు చేరుకుందని బజరంగ్‌దళ్ రాష్ట్ర కో కన్వీనర్ పోలేపల్లి సందీప్, నగర అధ్యక్షులు వెంకటసుబ్బయ్యలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో దేశభక్తి ధర్మనిష్ట పెంపొందించి హిందూ సమాజ సంఘటనలో ముందు ఉండేలా ప్రేరణ కలిగించడానికి జిల్లా వ్యాప్తంగా శౌర్య జాగరణ యాత్ర చేయడం జరుగుతుందన్నారు. శనివారం స్థానిక స్టేట్‌బ్యాంకు కాలనీ రామాలయంలో ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు.

### ఈవియంలను పరీక్షించడానికి

# కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలి

### చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, ముకేష్‌కుమార్‌మీనా


మాట్లాడుతున్న ముఖేష్‌కుమార్‌మీనా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఈవియం ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కొరకు జిల్లా కలెక్టర్లు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, సిఈఓ ముకేష్ మీనా ఆదేశించారు. ఈ.వి.యం ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ పై శుక్రవారం ఆయన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డా. జి. సృజన, జిల్లా రెవెన్యూ అధికారి, మధుసూదన్ రావు, జిల్లా పంచాయత్ రాజ్ అధికారి, నాగరాజ నాయుడు, ఎలెక్షన్ సూపరింటెండెంట్, మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవియం లను పరీక్షించడానికి కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయడంతో పాటుగా రిజిస్టర్, లాగ్ బుక్ లలో నమోదు చేయాలని పేర్కొన్నారు. రిజిస్టర్ లను ప్రతి రోజు కలెక్టర్లకు చూపించే బాధ్యత కంట్రోల్ రూమ్ లలో నియమింపబడిన సూపర్వైసర్ లదే అని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో పాల్గొనే సిబ్బందికి ఐ.డి కార్డ్ లు జారీ చేయడం తో పాటు ప్రత్యేక శిక్షణనివ్వాలన్నారు. ఏకారణంగా కూడా ఫస్ట్ లెవెల్ చెకింగ్ నిర్వహణ కేంద్రం నుండి ఈ.వి.యం లు బయటకు పోకుండా జాగ్రత్తవహించాలని సూచించారు. అనుమతి లేనివారు సెల్ ఫోన్, కెమెరా లోనికి తీసుకెళ్లకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో గుర్తింపు కలిగిన 8 రాజకీయ పార్టీల నుండి కనీసం ఒక ప్రతినిధి హాజరయ్యేలా చూడాలన్నారు. కలెక్టర్ ఆఫీసు, కంట్రోల్ రూమ్, సి.ఈ.ఓ ఆఫీసు, ఎన్నికల కమిషన్ కు మాత్రమే వెబ్కాస్టింగ్ లింకు అందించాలని, టి.వి మానిటర్లు, బ్యాకప్‌లు, నిరంతరాయ విద్యుత్ వంటి ఏర్పాట్ల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈవియంలను ఎంచుకుని రాండమ్ గా పరీక్షించాలని ఆదేశించారు. పార్లమెంటరీ ఎన్నికలు మరియు అసెంబ్లీ ఎన్నికలకు ఈవియంలను వేరుగా కేటాయించాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధలను తూ.చ తప్పకుండా పాటించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కర్నూలు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని డి.ఆర్.ఓ ను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధలను తూ.చ తప్పకుండా పాటించాలని, ఈ.వి.యం ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.



### ఆరోగ్య సురక్ష - పేదోడి ఆరోగ్యానికి భరోసా

### - ఎంపిపి దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి


హెల్త్ క్యాంపును పరిశీలిస్తున్న తహశీల్దార్, ఎంపీడీవో

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదోడి ఆరోగ్యానికి కొండంత భరోసా ఎంపిపి దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని సింగవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ద్వారా సంక్షేమ ఫలాలు, పథకాలు ప్రతి పేదవారి గడపకు చేరుతున్నా యన్నారు. ప్రతి పేదవారు ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతోనే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి గ్రామాల్లో హెల్త్ క్యాంప్‌లు నిర్వహించి ప్రజల ఆరోగ్య భద్రతపై చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందు లను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్ర మాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ ఆరోగ్య సురక్ష కార్యక్ర మానికి 513 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను అందజేస్తు న్నట్లు డా. రంజిత, డా. కిరణ్‌కుమార్ డా. దినేష్‌కుమార్‌లు తెలి పారు. ఐసిడిఎస్ శాఖ వారు ఏర్పాటు చేసిన చిరుధాన్యాల స్టాల్‌ను పరి శీలించి వాటి ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, ఎంపీడీవో వాసుదేవ గుప్తా , ఇఓఆర్డీ శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, జేసిఎస్ మండల కన్వీనర్ ముడిమేల పుల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుజాత, సిహెచ్‌ఓలు నాగ వేణి, జ్యోతి పాల్గొన్నారు.

### వరల్డ్ ఆర్థ రైటీస్ డే సందర్భంగా జెమ్ కేర్ కామినేనిలో

## ఉచిత ఆర్థరైటిస్ స్క్రీనింగ్




**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరంలోని కొత్తబస్టాండ్ సమీపంలోని జెమ్ కేర్ కామినేని హాస్పిటల్స్‌లో ఆర్థ రైటీస్ డే సందర్భంగా గురువారం ఉచిత ఆర్థరైటిస్ స్క్రీనింగ్ నిర్వహించినట్లు ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు సివిఎస్ రవిబాబు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 600 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. రూ. 3000 విలువైన పరీక్షలను ఉచితంగా నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఆర్థోపెడిక్ కన్సల్టేషన్, ఫిజియో తేరఫీ కన్సల్టేషన్, ఎక్స్ రే, బోన్ మినరల్ డెన్సిటీ(బి ఎం డి ), బి ఎం ఐ స్క్రీనింగ్, బిపి చెకప్ , షుగర్ పరీక్షలు నిర్వహించామన్నారు. నేటి నుండి మూడు వారాలు వరకు పి ఆర్ పి ఇంజక్షన్ పై 20 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రుతి, జనరల్ సర్జన్ డాక్టర్ బాల మురళీ కృష్ణ, డాక్టర్ రామ్ మోహన్, డాక్టర్ గణేష్ (సి ఒ ఒ), ఆపరేషన్స్ హెడ్ నదీమ్ పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి


సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారం చేపట్టిన వైయస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచి పేదల పక్షపాత ప్రభుత్వంగా ఉంటూ వారి సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి వారిని సాంఘికంగా, ఆర్థికంగా బలోపేతం చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని, తనను ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే శిల్పా ప్రజలను కోరారు. శుక్రవారం పట్టణంలోని 27వ వార్డు దేవనగర్-2లో 155వ రోజు కో ఆప్షన్ శోభారాణి, వార్డు ఇన్‌చార్జి బాషా, 34వ వార్డు ఇన్‌చార్జి జాకీర్‌హుసేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి నవరత్నాలను ప్రవేశపెట్టి క్రమం తప్పకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందజేశామన్నారు. అలాగే కులమతాలకు, రాజకీయాలకు తావులేకుండా అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించామని గర్వంగా చెబుతున్నామన్నారు. వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ పాంషావలి, పట్టణ వైసీపీ కౌన్సిలర్లు సాదిక్‌బాషా, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ కిరణ్, రహంతుల్లా, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు హాని జరిగితే జగన్‌దే బాధ్యత

- సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి వైద్యసేవలు అందివ్వాలి
- టిడిపి నాయకుల డిమాండ్





కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కు ఏదయినా హాని జరిగితే సీఎం జగన్ దే బాధ్యత అని ఆయనకు సరైన వైద్యసదుపాయం కల్పించేందుకు వెంటనే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించాలనీ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి వై. నాగేశ్వరరావు యాదవ్, కోడుమూర్ ఇన్చార్జీ ఆకెపోగు ప్రభాకర్ లు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని డిమాండ్ చేశారు. శుక్రవారం వారు జిల్లా పార్టీ కార్యాలయం దగ్గర పార్టీ కార్యకర్తలతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా సేవలందించిన చంద్రబాబునాయుడుని కక్షపూరితంగా అరెస్టు చేయించి జైలుకు పంపిన జగన్ అనునిత్యం రాష్ట్రం కోసం పనిచేసిన వారిపై కక్షపూనారనీ, సుదీర్ఘ కాలం రాష్ట్రానికి సేవలందించిన చంద్రబాబుని ఎలా చూసుకోవాలో సీఎం కు తెలియదా అని ప్రశ్నించారు. చంద్రబాబు ని అక్రమంగా అరెస్టు చేయించి 35 రోజులౌతుందని వారికి అనారోగ్య సమస్యలు తలెత్తాయనీ, స్కిన్ అలెర్జీ, డీహైడ్రేషన్ కారణంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందువల్ల ఆయనకి కి మెరుగైనా వైద్యం అందించాలని డిమాండ్ చేసారు. కుటుంబ సభ్యులు నారా భువనేశ్వరి, నారా లోకేష్ లు చంద్రబాబుని ములాకత్ సందర్భంగా కలిసి వచ్చిన తర్వాత ఆయన ఆరోగ్యం గురించి ఎంతో ఆందోళన వెలిబుచ్చారన్నారు. ఇదేవిషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లేందుకు వినతిపత్రం అందజేసేందుకు వెళ్తే పోలీసులు అడ్డుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని, కేవలం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారనీ ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్షనాయకున్ని జైలులో పెట్టి తమకున్న అడ్డు తొలగించుకోవాలనీ జగన్ కుట్రలు చేస్తున్నారనీ విమర్శలు చేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సోమిశెట్టి నవీన్, యస్.అబ్బాస్, సత్రం రామక్రిష్ణుడు, నాగరాజు యాదవ్, రవిచంద్రశర్మ, షేక్షావలి, మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు పెద్దపీట

## 29వ వార్డులో ఇంటింటి ప్రచారం
## మాజీ ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి



కల్లూరు, మేజర్‌న్యూస్ : టిడిపి అధికారంలోకి వచ్చాక మహిళలకు పెద్ద పీట వేస్తూ వారి అభివృద్ధికీ పాటుపడుతున్నదని మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. శు క్రవారం పాణ్య%శీ% నియోజకవర్గం కల్లూరు అర్బన్ 29వ వార్డు శరీన్ నగర్, ఘట్టయ్య నగర్ కాలని లలో మహిళల తో రచ్చబండ, బాబుతో నేను మరియు బాబు ష్యురిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కాలని లో ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకుంటు, మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి వివరించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ గురించి బాబు తో నేను కర పత్రాలను అందజేసి, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి కే శ్రీనివాస రావు,నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కే పార్వతమ్మ,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్,పవన్ కుమార్, సాయి, ఖాజామియ, తదితరులు పాల్గొన్నారు.

# పిఐడిపిఐ పై విద్యార్థులకు అవగాహన



కర్నూలుఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఓరకలు వారి ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాలు -2023 సందర్భంగా పి ఐ డి పి ఐ పై శుక్రవారం కర్నూల్ జి పుల్లారెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఫర్గెట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఓర్వకల్లు స్టేషన్ ఇంచార్జి నరసింహారావు, డాక్టర్ శివారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి ఐ డి పి ఐ -2024 తీర్మానంను వివరించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వక్రత పోటీల్లో 150 పాల్గొన్నారు. కార్యక్రమంలో కాలేజీ తరఫున రఘురాం రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, పవర్ గ్రిడ్ ఉద్యోగులు శివలక్ష్మి, అన్వేష్ రెడ్డి, శంకరయ్య, నారాయణస్వామి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బాబుకు ఏమైనా జరిగితే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుంది

– తెలుగుదేశం పార్టీ నేతలు ఫరూక్, భూమా హెచ్చరిక



జైలులో చంద్రబాబు ప్రాణాలకు ముప్పు పోస్టర్‌తో నిరసన తెలుపుతున్న తెలుగుదేశం పార్టీ నేతలు

నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ : జైలులో చంద్రబాబు ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని ఆయనను వెంటనే ఆసుపత్రికి చేర్చాలని నందాయల పట్టణంలో పొలిట్‌బ్యూరో సభ్యులు ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో పెత్త ఎత్తున నిరసన తెలిపారు. ఈనిరసనలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిలు హెచ్చరించారు. ఈసందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న టీడీపీ నేత చంద్రబాబునాయుడు ఆరోగ్య పరిస్థితిపై పదేపదే ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని అపరిశుభ్రమైన పరిసరాలా మధ్య ఆయనను జైలులో నిర్బంధించడం హృదయ విచారకరమని 74 ఏళ్ళ వయస్సు దృష్ట్యా ఆయన తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. చంద్రబాబు వ్యక్తిగత వైద్య నిపుణులు ఆయనకు తక్షణ వైద్య సహాయం అవసరమని అంటున్న వైసీపీ నాయకులు, సకల శాఖ మంత్రి సజ్జల ఇష్టం వచ్చినట్లు మాట్లాడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జైలులో చంద్రబాబుకు ఏమైనా జరిగితే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కలీల్, మాజీ కౌన్సిలర్ కొండారెడ్డి, స్వామినాయక్, గోవింద్ నాయుడు , సుహేల్‌రాణా తదితరులు పాల్గొన్నారు.

# 24 వరకు దసరా సెలవులు

కర్నూలుఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : నేటి నుంచి ఈ నెల 24వ తేదీ వరకు అన్ని రకాల విద్యా సంస్థలకు దసరా పండుగ సెలవులను ప్రకటించినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి రంగా రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యా శాఖ క్యాలెండరు ప్రకారం మళ్ళీ ఈ నెల 25 నుండి విద్యా సంస్థలు ప్రారంభం కానునట్లు పేర్కొన్నారు.

## ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో
# సభ్యత్వ నమోదు కార్యక్రమం



సభ్యత్వం నమోదు చేయుస్తున్న నాయకులు

హొళగుంద, మేజర్‌న్యూస్ : హొళగుంద మండలంలో ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యాక్రమం చేపట్టారు. ఏపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యాదర్శి నాగరాజు, కార్యాదర్శి సుబ్బారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు తిక్కస్వామి,మాజీ ఉపాధ్యక్షులు ముత్తన్న, నాయకులు శ్రీనివాసులు, గోపీనాయక్, మధు, సంజీవుడు హజరై సభ్యత్వంనమోదు కార్యాక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో దాదపు 100 మంది ఉపాధ్యాయులు సభ్యులుగా చేరారన్నారు.పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను వెంటనే ప్రకటించాలని ప్రతి నెల ఒకటో తేదినా జీతాలను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హొళగుందల ఉన్నత పాఠశాలల్లో కన్నడ మీడియంను కొనసాగించాలన్నారు.సమస్యల కోసం ఏపిటిఎఫ్ ఉద్యామాలు చేస్తుమదని చేప్పారు.

# నేటి నుండే దసరా పండుగ సెలవులు

వెల్దుర్తి, మేజర్‌న్యూస్ : దసరా పండుగను పురస్కరించుకొని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు నేటి నుండే దసరా సెలవులు ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఆదేశాలు జారీ చేసిందని మండల విద్యాధికారిణీ ఇందిర శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీంతో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం నేటి నుండి ఈనెల 25వ తేది వరకు సెలవులు ప్రకటించాయి. అనంతరం ఆమె మాట్లాడుతూ చిన్నారులు సెలవులను దృష్ట్యా గ్రామాలలోని వంకలు, వాగులు, బావుల దగ్గరకు వెళ్ళకూడదని, తల్లిదండ్రుల అనుమతులు లేకుండా ఎక్కడికి బయటకు వెళ్ళకూడదన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను ఒక కంట కనిపెట్టుకొని ఉండాలని, వారు ఎక్కడెక్కడ వెళ్తున్నారో గమనిస్తూ ఉండాలని ఆమె సూచించారు.

# సెలవులకు ఊరెళ్తున్నారా... జాగ్రత్త

వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ : దసరా సెలవులు సందర్భంగా పట్టణాలను వదిలి సొంత గ్రామాలకు వెళ్తున్నారా, అయితే కాస్త జాగ్రత్తగా ఉండండి, మీరు ఖాళీ చేసే ఇళ్ళు అందుకు సంబంధించిన సమాచారాన్ని స్థానికంగా ఉన్న పోలీసుస్టేషన్‌లలో సమాచారం ఇచ్చి వెళ్ళాలని జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చినట్లు వెల్దుర్తి ఎస్సై పి.చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ సెలవుల నేపథ్యంలో సొంత ప్రాంతాలకు వెళ్ళే ఆయా కాలనీ, అపార్ట్‌మెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో, లాకర్లు లేని వారు తమకు తెలిసిన వారి ఇళ్ళలోనైనా, బంధువుల ఇళ్ళలోనైనా ఇచ్చి వెళ్ళాలన్నారు. అత్యవసర సమయంలో 100 లేదా 112 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. కావున ప్రజలు అప్రమత్తమై పోలీసులకు సహకరించి, దొంగతనాలు జరగకుండా, నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# సబ్సిడీపై శనగ, మినుము విత్తనాలు

ఆత్మకూరు, మేజర్‌న్యూస్: రైతు భరోసా కేంద్రాలలో శనగ, మినుము విత్తనాలు సబ్సీడిపై అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని, రైతులు రైతు భరోసా కేంద్రాలలో సబ్సీడి విత్తనాలను పొందవచ్చని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కొండలరావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ శనగ, మినుము పంటలను సాగు చేయాలని రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా సబ్సీడిలో విత్తనాలను అందించడం జరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లోని ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఈ సబ్సీడి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అలాగే సిద్దాపురం ఎద్దిపోతల పథకం కింద ఉన్న పిల్ల కాల్వల పనులను ఉపాధిహామి పథకం కింద పనులు పూర్తి చేయాలని కోరారు. ఖరీఫ్‌లో పంటలు సాగు చేసిన రైతులు ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని అన్నారు. దీని వల్ల పంట భీమా, నష్టపరిహారం లాంటి పథకాలు వర్తిస్తాయని తెలిపారు. పంటల సాగులో వ్యవసాయాధికారులు సలహాలు , సూచనలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడిఏ ఆంజనేయ, పశుసంవర్ధక శాఖ అధికారి అరుణ, పట్టుపరిశ్రమ శాఖఅధికారి అరుణ, ఉద్యానవన శాఖ శ్రీనివాసులు, మత్స్యశాఖ హనోక్, నీటిపారుదల శాఖ ఎఇ శరబారెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు బైరాపురం మహబూబ్ బాష, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కొండలరావు

సూర్య



## చేనేతల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.. టి.జి భరత్



సమావేశంలో పాల్గొన్న టీజీ.భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** టిడిపి అధికారంలోకి వచ్చాక చేనేతల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరంలోని జొహరాపురంలోని నేషెగేరిలో గురువారం రాత్రి 10:30 గంటలకు టిడిపి, జనసేన నేతలు కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిలో ముందుకు వెళుతుందన్నారు. కర్నూల్లో తాను ఎమ్మెల్యే అయితే ఇక్కడికి పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. ఒక్క పరిశ్రమ వచ్చినా వేల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. ప్రజల ఆదాయం కూడా పెరుగుతుందని వివరించారు. కర్నూలులో ఉన్న చేనేతల ఇబ్బందులు తీరుస్తానని చెప్పారు. ప్రజలందరూ ఓట్లు ఉన్నాయో లేదో చెక్ చేసుకోవాలన్నారు. కేవలం ప్రజాసేవ కోసమే తాను రాజకీయాల్లో ఉన్నట్లు తెలిపారు. తన తండ్రి హయాంలో చెక్ డ్యాం నిర్మాణం కోసం తీసుకొచ్చి జీ.వోను నేటి పాలకులు పక్కన పెట్టేశారన్నారు. తాను గెలిచిన తర్వాత ప్రజలకు త్రాగునీటి కష్టాలు లేకుండా, రాకుండా అన్ని విధాలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మోహన్, తిమ్మోజీ శాంతమ్మ, వరలక్ష్మి, జనసేన నేతలు పవన్, చరణ్, అయ్యస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఆరోగ్యం అందించడం కోసమే జగనన్న సురక్ష



హెచ్ కైరవాడిలో జగనన్న సురక్ష వైద్యశిభిరంను పరిశీలిస్తున్న కలెక్టర్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** పేద బడుగు బలహీన వర్గాల ప్రజలందరికి మెరుగైన ఆరోగ్యం అందించడం కోసమే రాష్ట్రప్రభుత్వం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన అన్నారు. శుక్రవారం గోనెగండ్ల మండలంలోనిహెచ్.కైరవాడి గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష క్యాంపు కలెక్టర్ సృజన, ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనం సంపాదించే దాట్లో ఎక్కువ భాగం మన ఆరోగ్యం కోసమే ఖర్చు అవుతుంది కావున సీఎం ఈ పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు.వైద్యశాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి దీర్ఘకాలిక జబ్బలు ఉన్నవారిని గుర్తించి వారినిక్యాంప్కు తీసుకువచ్చి పరీక్షలు చేసుకునేలా చేస్తున్నారని పరీక్షల అనంతరం ఉచితం గా మందులు అందజేయడంతో పాటు క్యాంప్లో నయం కాని జబ్బులకు ఆరోగ్య శ్రీ కింద నెట్వర్క్ ఆసుపత్రులకు పంపటడం జరుగుతుందన్నారు. కంటి పరీక్షలు చేసి కంటి అద్దాలు కూడా ఇవ్వడం జరగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి ప్రసంగించారు. వడ్డె లక్ష్మమ్మ అనే మహిళకు బీపీని పరిశీలించి మందులను కలెక్టర్ అందజేశారు. చంద్రకాంత మ్మ అనే మహిళకు అద్దాలను అందజేశారు. ఈకార్యక్రమంలో డీఎంఅండ్ హెచ్వో రామగిడ్డయ్య, గోనెగండ్ల తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో ప్రవీణ్కుమార్, వైద్యులు పాల్గొన్నారు.

## గాజులదిన్నె నీటిని సంరక్షించుకుందాం

**వర్షాభావ పరిస్థితుల్లో గాజులదిన్నె ప్రాజెక్ట్ నీటిని త్రాగునీటి అవసరాలకు సంరక్షించుకోవాలి..జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన**



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొన్న కారణంగా గాజులదిన్నె ప్రాజెక్ట్ నీటిని త్రాగునీటి అవసరాల కోసం ఏప్రిల్, మే నెలల వరకు సంరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఇరిగేషన్ శాఖ అధికారులకు సూచించారు. శుక్రవారం గోనెగండ్ల మండల కేంద్రం సమీపంలో ఉన్న గాజులదిన్నె ప్రాజెక్ట్ను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యతో కలిసిజిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గాజులదిన్నె ప్రాజెక్ట్ సామర్థ్యం పెంపుకు సంబంధించి భూసేకరణ పై ఇరిగేషన్ శాఖ అధికారులను ఆరా తీశారు. 400 ఎకరాలను సేకరించేందుకుదేవనకొండ,గోనెగండ్ల మండలాలలో సర్వే జరుగు తోందని ఇరిగేషన్ శాఖ ఎస్ ఈ రెడ్డి శేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్కి వివరించారు. భూసేకరణ కు సంబంధించిన వివరాలతో ల్యాండ్ ప్లాన్ షెడ్యూల్స్ను జాయింట్ కలెక్టర్కు ఇవ్వాలని ఇరిగేషన్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, ఈ ఈ శైలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత దూషణలకు పాల్పడితే సహించం

★ రాష్ట్రంలో అభివృద్ధిపై ప్రశ్నిస్తే కరువైన సమాధానాలు
★ కాలనీలు కాదు ఊళ్లు కడతామన్నారు ఎక్కడా ఊళ్లు?
★ రాజధాని లేని రాష్ట్రంగా చేశారు
– జగన్మోహన్రెడ్డిపై విరుచుకుపడ్డ జనసేన నాయకులు




సమావేశంలో మాట్లాడుతున్న జనసేన నాయకులు

**కర్నూలు, మేజర్న్యూస్ :** రాష్ట్రంలో అభివృద్ధిని ప్రశ్నిస్తున్న జనసేన అధ్యక్షుడు పవన్కళ్యాణ్కు సమాధా నాలు చెప్పుకోలేక వ్యక్తిగత జీవితాన్ని తెరపైకి తెస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి విమర్శించడాన్ని కర్నూలు జిల్లా జనసేన నాయకులు చింతా సురేష్బాబు తీవ్రంగా తప్పుపట్టారు. శుక్రవారం కర్నూలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు 175 అసెంబ్లీ స్థానాలకు గాను 151 నియోజకవర్గాలను కట్టబెడితే అరాచకాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని తిరోగమనం పాల్చేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ఈ నాలుగున్నరేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి చూపించగలరా? అని ఆయన ప్రశ్నించారు. ప్రజాధనంతో నిర్వహిస్తోన్న కార్యక్రమాలను పార్టీ కార్యక్రమాలుగా మారుస్తూ ప్రతిపక్ష నేతలపై జగన్మోహన్రెడ్డి వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలను ఎన్నికల ప్రచార కార్యక్రమాలుగా మార్చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని, ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీ ఏమైందో చెప్పాలని ఆయన జగన్ను ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం 8 సార్లు కరెంటు బిల్లులు పెంచిందని, ఆర్టీసి బస్సు ఛార్జీలను ఇష్టం వచ్చినట్లు పెంచేసారని, చెత్తపన్ను పేరుతో ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్న ఈ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని ఆయన ఆరోపించారు. న్యాయరాజధాని ఇచ్చేసారంటూ జగన్ చిత్రపటానికి పాలాభిషేకాలు చేసిన జిల్లా వైసీపీ నాయకులు ఆ రాజధాని ఎక్కడ కట్టారో చూపించాలని సవాల్ విసిరారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కరవయ్యాయని, ప్రశ్నిస్తే కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారని ఆయన అన్నారు. మద్యపాన నిషేధం హామీతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ ఆధ్వర్యంలో మద్యం ఏరులై పారుతోందని, 99శాతం హామీలను అమలు చేశామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రికి మద్యపాన నిషేధ హామీ గుర్తుకు రావడం లేదా? అని ఆయన ప్రశ్నించారు. ఉద్యోగుల పెన్షన్ విధానంపై ఇచ్చిన హామీ ఏమైందని ఆయన నిలదీశారు. ప్రత్యేకహోదా హామీ కూడా మరచిపోయినట్లున్నారని ఆయన గుర్తుచేశారు. విలేకరుల సమావేశంలో వీరమహిళ ప్రాంతీయ కమిటి కోఆర్డినేటర్ హసీనా, సుమలత, జిల్లా నాయకులు మంజునాధ్, సుధాకర్, షబ్బీర్, బజారి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసంటే భయం లేదా

– కలెక్టర్ ఆసక్తికర వ్యాఖ్య

**మహానంది , మేజర్న్యూస్ :** మహానంది మండలంలో దొంగలకు పోలీసంటే భయం లేదా అంటూ జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మహానంది తహశీల్దార్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుపై కలెక్టర్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహానంది క్షేత్రానికి వచ్చే భక్తుల వాహనాలను గత కొద్ది రోజులుగా గుర్తు తెలియని వ్యక్తులు అటకాయించి చోరీలకు పాల్పడు తున్న విషయం ఆయన దృష్టికి ఒకరు తీసుకొని వెళ్ళారు. ఎస్సైని పిలిపించుకొని దొంగలను అదుపు చేయడంలో విఫలం అయ్యారని ఫిర్యాదు వచ్చిందని చెప్పారు. దొంగలకు పోలీసంటే భయం లేదా అని కలెక్టర్ వ్యాఖ్యానించడంతో ఎస్సై మౌనం వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

## ఎస్సై ఫైనల్ రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు..జిల్లా ఎస్పీ



మాట్లాడుతున్న ఎస్పీ జి.కృష్ణకాంత్

**కర్నూల్ క్రైమ్, మేజర్ న్యూస్ :** ఎస్సై ఫైనల్ రాత పరీక్షలకు 343 పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహిస్తున్న ట్లు ఎస్పి కృష్ణకాంత్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ పోలీసు రిక్రూట్మెం ట్ బోర్డు ఆధ్వర్యంలో 14,15వ తేదిలలో ఎస్సై ఫైనల్ రాత పరీక్షలు జరగబోతున్న సంధర్భంగా జిల్లా పోలీసు కార్యాలయానికి బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసు అధికారులకు, సిబ్బందికి కర్నూలు రేంజ్ డిఐజి సెంథిల్కుమార్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీజి.కృష్ణకాంత్ శుక్రవారం పలు సూచనలు,దిశానిర్దేశాలుచేశారు. ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ అందరూ పకడ్బందీగా విధులునిర్వహించాలన్నారు. మాల్ ప్రాక్టిస్ లేకుండా చూడాలని,మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్, డిజిటల్ పరికరాల ను పరీక్ష కేంద్రంలోకి అనుమతించకూడదు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందేలేదానిర్ణీత సమయంలోగా హాజరుకావాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు, రూట్మొబైల్స్ పర్యవేక్షిస్తూఉండాలన్నారు. స్ట్రాంగ్ రూమ్లు, పరీక్ష కేంద్రాల వద్ద పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రానికి పరీక్ష సమయానికి ఒక గంట ముందు నుండే పరీక్ష హాలులోకి అనుమతించాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతించే సమయంలో పకడ్బందీగా తనిఖీలు చేయాలన్నారు. హాల్ టికెట్తో పాటు, బాల్ పెన్ను, ప్రభుత్వ గుర్తింపు పొందిన కార్డు ఒకటి (ఆధా ర్ కార్డు లేదా పాన్ కార్డు లేదా డ్రైవింగ్ లెసెన్సు ) ఉండే విధంగా చూడాలన్నారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ (డిజిటల్) వాచ్లు, ఇతర వస్తువులు పరీక్ష హాలుకు అనుమతించకూడదన్నారు. కర్నూలులోని 14 పరీక్ష కేంద్రాలలో 8,521 మంది అభ్యర్థులు (పురుష అభ్యర్థు లు7,644,మహిళా అభ్యర్థులు 877) పరీక్షలకు హాజరుకానున్నార న్నారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 వరకు , సాయంత్రం 2.30 నుండి 5.30 వరకు 2 రోజుల పాటు పరీక్షలు ముగిసే వరకు సిబ్బంది అందరూ పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. ఎక్కడా కూడా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా చూసుకోవాలన్నారు. బందోబస్తు విధులలో అడిషనల్ ఎస్పీ 15 మంది డిఎస్పీలు,26 మంది సిఐలు, 40 మంది ఎస్సైలు, 35 మం ది ఎఎస్సైలు హెడ్ కానిస్టేబుళ్ళు, 109 మంది కానిస్టేబుల్స్, 49 మంది ఆర్మడు రిజర్వుడు పోలీసులు, 8మంది హెూంగార్డులు, ఫింగర్ ప్రింట్ సిబ్బంది 60 మంది మొత్తం 343 మంది పోలీసులు ఈ బందోబస్తు విధులలో పాల్గొనున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ ఎస్పీ నాగబాబు, డిఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



హాజరైన పోలీస్ సిబ్బంది